# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 31 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మిర్చి దిగుబడిలో ప్రభంజనం

# అజిత్ సీడ్స్ వారి అయుక్త






## మాజీ ఎమ్మెల్యే మర్రి తండ్రి జంగిరెడ్డికి నివాళులు

4



## నాలుగేళ్ల బాలుడిని గొడ్డలితో నరికి చంపిన యువకుడు

- పాత కుటుంబ తగాదలే కారణమని అనుమానం

4

## భూ భారతితో భూ సమస్యలు

# మొత్తం పరిష్కారం కావు

- సమగ్ర భూ సర్వే చేపట్టాలి
- మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు పేరుతో రైతు భరోసా జాప్యం తగదు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

4



## అమీత్ షా రాజ్యాంగ ద్రోహి

- పదవి నుంచి వెంటనే తప్పుకోవాలి
- వామపక్షనేతల డిమాండ్
- దిష్టిబొమ్మదగ్ధం

2



## టిఎస్ యుటిఎఫ్- 2025 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర డైరీ,వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను సోమవారం రోజు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టియస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి, పత్రిక సంపాదక వర్గ సభ్యులు జి.వి.నాగమల్లేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 డైరీ, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాలెండర్లు, డైరీలు దిక్సూచిగా ఉపయోగపడతాయని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్. రంజాన్, పారుపల్లి.నాగేశ్వరరావు ,జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి.వెంకన్న ,షమీ జిల్లా కోశాధికారి వల్లంకొండ. రాంబాబు, జిల్లా కార్యదర్శులు ఎం. నర్సయ్య,పి.సురేష్, బి.రాందాస్,డి నాగేశ్వరరావు, వివి రామారావు, షేక్ ఉద్దండు షరీఫ్, షేక్ నాగూర్ వలి, కె.నిర్మలాకుమారి, కె.పద్మ, కె.విజయకుమార్, డి.ఉమామహేశ్వరరెడ్డి, జి.రామకృష్ణ, ఎ.కోటేశ్వరరావు, ఎన్ సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సధర్ల్యాండ్‌కు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ప్రముఖ బహుళజాతి సంస్థ సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం వర్చువల్ గా నిర్వహించిన అర్హత పరీక్షలో సి.యస్.ఈ, ఈ.సి.ఈకు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం చేసే ప్రదేశంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని వారు సూచించారు. కన్సల్టెంట్ అసోసియేట్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్లేస్మెంట్లో గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేశారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా 2.40 నుండి 2.70 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. టెక్నికల్ నాలెడ్జ్ తో పాటు ఆంగ్ల భాష పై కూడా పట్టు సాధించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో మెళకువలు నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా\|\| జి. రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత తరుణంలో బహుళజాతి కంపెనీలలోనే కాకుండా మధ్య స్థాయి కంపెనీలలోను ఆంగ్లం తప్పని సరి అయ్యిందని అని తెలుపుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి సబ్జెక్టుతో పాటు కమ్యూనికేషన్ పై దృష్టి సారించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సధర్ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ హెచ్.ఆర్. అనుషా తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, డా.యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి దిగుబడిలో ప్రభంజనం అజిత్ సీడ్స్ వారి అయుక్త

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

హైబ్రిడ్ మిరప రకంలో అజిత్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి అయుక్త అనే రకం మిరప సాగు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సంచలన దిగుబడులు సాధిస్తూ... సరికొత్త ప్రభంజనం సృష్టిస్తోందని అజిత్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ జోనల్ మేనేజర్ పాండుపటేల్ అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వరదరాజుల బంజర గ్రామంలో అజిత్ సీడ్స్ వారి అయుక్త అనే మిర్చి విత్తనాలు సాగుచేసిన వ్యవసాయ క్షేత్ర పర్యటన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి జిల్లా తోపాటు, వరంగల్ జిల్లాకు చెందిన సుమారు 1500 మంది రైతులు వ్యవసాయ క్షేత్ర పర్యటనకు తరలివచ్చారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ పాండుపటేల్, తెలంగాణ రాష్ట్రంలోని అజిత్ సీడ్స్ అయుక్త రకం ప్రధాన డీలర్.... తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత నాగరాజు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అయుక్త రకం మిర్చి సాగు నాణ్యమైన దిగుబడులు ఇస్తూ రైతులకు నమ్మకం కలిగిస్తోందన్నారు. హైబ్రిడ్ రకంలో ప్రభంజనం సృష్టిస్తూ తిరుగులేని దిగుబడులు సాధిస్తుందన్నారు. అయుక్త రకం మిరప సాగు చాలా సులువుగా ఉంటుందని.... మొక్కలు దృఢంగా పెరిగి... బలమైన ఎక్కువ కొమ్మలు కలిగి ఉండటం వలన అధిక దిగుబడి వస్తుందన్నారు. కాయలు కోయటం సులభంగా ఉంటుందని... చీడపీడలు తెగుళ్లను... వైరస్ ను తట్టుకునే సామర్థ్యం ఉందన్నారు. అధిక గింజలతో, బరువైన కాయలు ఈ రకం విత్తనాల ప్రత్యేకత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది సతీష్ కుమార్, హరిలాల్, వీర, ప్రసాద్, రవీంద్రనాథ్, శ్రీనివాసరెడ్డి, వినోద్, వినోద్ కుమార్, సునీల్, పవన్, పాల్గొన్నారు.







# అమీత్ షా రాజ్యాంగ ద్రోహి

- పదవి నుంచి వెంటనే తప్పుకోవాలి
- వామపక్షనేతల డిమాండ్
- దిష్టిబొమ్మదగ్ధం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా రాజ్యాంగ ద్రోహి అని వామపక్షనేతలు ఆరోపించారు. ఆయనకు పదవిలో కొనసాగే కనీస అర్హత లేదని పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సి.పి.ఐ, సి.పి.ఎం., సి.పి.ఎం (ఎం.ఎల్) మాస్ లైన్, సి.పి.ఐ (ఎం.ఎల్) ఎన్డీ ఆధ్వర్యంలో సోమవారం సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్ళి బైపాస్ రోడ్ లో అమిత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సబ్బండ వర్గాల అందరికీ హక్కులు, సంక్షేమ అర్హతులు కల్పించారని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చిన అమిత్ రాజ్యాంగ నిర్మాతనే కించపరిచారని, ఎం.పి.గా, మంత్రిగా ఆయన కొనసాగే నైతిక హక్కులేదన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి పాలన చేయాలనే ప్రయత్నంలోనే బీజేపీనేతలు రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని వారు తెలిపారు. మతోన్మాధం రెచ్చకొట్టడం ద్వారా రాజకీయ లబ్దిపొందుతున్న బీజేపీ లౌకిక



వాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అమీత్ రాజీనామా చేయక పోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల



జితేందర్రెడ్డి, సి.పి.ఎం. జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వై. విక్రమ్, మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆవుల అశోక్, ఎన్డీ నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎన్.కె.జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, నాయకులు పగిడిపల్లి ఏసు, యడ్లపల్లి శంకరయ్య, సి.పి.ఎం నాయకులు మాదినేని రమేష్, యర్రా శ్రీను, నాగేశ్వరరావు, ఎం. ఎల్. నాయకులు, సి.వై.పుల్లయ్య, ఝాన్సీ, శిరోమణి పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ ప్రభుత్వడిగ్రీ కళాశాల ఉమెన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల వద్ద ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకు లు రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌లు ముఖ్యఅ తిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలి జం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే



లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయిన ప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధా నం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో, ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సదానందం జిల్లా జిల్లా నాయకులు వినోద్, మనోజ్, రమ్య, సుశీల,రాగిణి, పూజిత, అలేఖ్య, త్రినాథ్, సంగీత్, అంజలి, భవాని, సింధు, శ్రావ్య ,శరణ్య, హారిక విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళపై ప్రమాదకరంగా ఉన్న కరెంటు లైన్ తొలగించాలి

సిపిఎం డిమాండ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కానాపురం హవేలీ నాలుగో డివిజన్ మంచికంటి నగర్ ఏరియాలో ఇళ్లపై ఉన్న ఎల్టి లైన్ కరెంటు తీగలను తక్షణమే తొలగించాలని సిపిఎం పార్టీ హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరెంటు డి.ఇ రామారావుకి సంతకాలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రం మండల కార్యదర్శి దొంగలు తిరుపతిరావు ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ మంచికంటి నగర్ ప్రాంతంలో సుమారు 40 ఇళ్ళ పై అతి తక్కువ ఎత్తులో కరెంటు తీగలు ఉండటంవల్ల అక్కడి ప్రజలు నిత్యం బిక్కు, బిక్కుమంటు జీవిస్తున్నారు. వర్షం వస్తే చెట్ల కొమ్మలు తగిలి కరెంటు తీగలు చిట,చిట మంటూ మంటలు వచ్చి వైర్లు కాలిపోవడం ట్రాన్స్ఫార్మర్ పేల్పోవడం, ఇళ్లలో ఉన్న టీవీలు, ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్లు, కాలిపోవడం జరుగుతుందని, దీనివల్ల ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని తక్షణమే అధికారులు స్పందించి ఎల్టి లైన్



తొలగించాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజల చేత సంతకాల సేకరణ చేసి ఈరోజు కరెంటు డి రామారావు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, తక్షణమే సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

**టేకులపల్లి బ్రిడ్జి బైపాస్ వద్ద ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని వినతి**

ఖానాపురం హవేలీ ఏడో డివిజన్ టేకులపల్లి బ్రిడ్జి వద్ద బైపాస్ రోడ్డు పక్కన ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్య తీసుకుని ఆ స్థలాన్ని రక్షించాలని సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ తాసిల్దార్‌కి సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.గత 50 సంవత్సరాలుగా టేకులపల్లి , లక్ష్మీ నగర్, ఇందిరానగర్ ప్రాంత వాసులకు సౌకర్యవంతంగా ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని ఒక రౌడీషీటర్ కొంతమంది గుండాల ప్రోత్సాహంతో ఆక్రమించి ఫెన్సింగ్ వేసుకొని తన అవసరాలకు వాడుకుంటున్నాడని, అక్కడ ప్రజలు ఈ విషయంపై అతనిని నిలదీస్తే తప్పుడు డాక్యుమెంట్స్ చూపించి ఇది నా స్థలం మీరు అడ్డు వస్తే మర్యాదగా ఉండదని బెదిరిస్తున్నాడని అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కబ్జాకు గురైన స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి పటిష్టంగా ఫెన్సింగ్ వేసి అక్కడ స్మశాన వాటికలో అవసరమైనటువంటి సకల సౌకర్యాలు కల్పించాలని, ఈ స్మశాన వాటికను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సిపిఎం నాయకులు తాసిల్దారుని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలీ మండల కార్యదర్శి దొంగలు తిరుపతిరావు జిల్లా కమిటీ సభ్యులు ఎర్నింటి రమ్య, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, గాలి అంజయ్య, బోడెపుడి వీరభద్రం, ఎర్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు

చింతకాని, కెరటం న్యూస్

సోమవారం చింతకాని మండలంలోని నామవరం హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం తరఫున నిర్వహించినటు వంటి మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో నాగులవంచ శ్రీ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యున్నతమైన ప్రదర్శనను కనపరచారు. మండల స్థాయిలో మొదటి బహుమతిని మహమ్మద్ షోహేల్ 52/60, మూడవ స్థానాన్ని



సిహెచ్ వైష్ణవి 49/60 సాధించడం జరిగింది. వీరిద్దరిని మండల మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు మరియు చింతకాని మండల సోషల్ టీచర్స్ ఫోరం సభ్యులు అభినందించడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థులను శ్రీ గ్లోబల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, వాహిని, పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు , వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్ తిరుపతి రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ ఘనతను సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## అయోడిన్ లోపంపై అవగాహన సదస్సు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఇందిరనగర్ ప్రభుత్వ పాఠశాలలో అయోడిన్ లోపం మీద ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు నిర్వహించిన అవగాహనా సదస్సు కు డాక్టర్ మౌనిక హాజరై అయోడిన్ గురించి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే సమస్యలు , అధికం అయితే వచ్చే సమస్యల గురించి వివరిస్తూ అయోడిన్ సమస్యల సులభంగా పిల్లలకు అర్థమయ్యేలా ఎల్ ఈడీ తెరను వినియోగిస్తూ చెప్పడం జరిగింది . అలాగే అయోడిన్ అంశం మీద పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ స్నేహలత , ఉపాధ్యాయ బృందం సుధారాణి , యోగేశ్వరి , శశికల , నాగశ్రీ రాజేంద్ర ప్రసాద్ , సాగర్ , రామ్ నాథ్ తో పాటు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్టాఫ్ నాగఫణి , ఉపేందర్ , సునీత , స్వప్న, నవీన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ప్రశాంతతతో చదవాలి



దుమ్ముగూడెం కెరటం న్యూస్

విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా మానసిక ప్రశాంతతతో చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అన్నారు. సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ పొటెన్షియల్ హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా ద్వారా ఒత్తిడిని తగ్గించుకొని మానసిక ప్రశాంతతను కలిగి ఉండి మంచిగా చదువుకోవడానికి ఉపయోగపడుతు%శీ%దని క్రమం తప్పకుండా రోజు ఉదయము యోగాను చేయాలని అన్నారు హార్ట్ ఫుల్ నెస్ నోడల్ కోఆర్డినేటర్ శ్రీమతి సీతామహాలక్ష్మి విద్యార్థులకు టైమ్ ఆఫ్ ఇంపార్టెన్స్, టైం వాల్యూ, పరీక్షల కోసం విద్యార్థులు టైం ప్రకారం ఒత్తిడి లేకుండా ఎలా చదవాలి మొదలగు విషయాలను తెలియజేసారు ఈ కార్యక్రమంలో సీనియర్‌తెలుగు అధ్యాపకులు శ్రీ రాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ మల్లెల శ్రీనివాస్ రావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ములకపాడు సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. మండల కార్యదర్శి కారం పుల్లయ్య ఎమ్మెల్యే మాస్ లైన్ ప్రజాపందన డివిజన్ నాయకులు సాయన్న లు మాట్లాడుతూ అంబేద్కర్ పై అణిచిత వ్యాఖ్యలు చేయడం అంటే భారత దేశ ప్రజానీకాని అవమానపరిచినట్టే అని అన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవి బాధ్యతలో ఉండి రాజ్యాంగ నిర్మించినటువంటి విలువలను హక్కులను చట్టాలను కాపాడాల్సిన బాధ్యత లో ఉండి బాధ్యత రహితంగా మాట్లాడిన అమిత్ షా ఏ సభలో అయితే అంబేద్కర్ పై అణుషిత వ్యాఖ్యలు చేశారో అదే సభలో క్షమాపణ చెప్పి పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు, ఈ దేశంలో వెనకబడిన బడుగు బలహీన వర్గాలు అందరు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, జి. పద్మ బోల్లి సత్యనారాయణ, కొమరం చంటి, మహమ్మద్ బేగ్, కల్లూరి లక్ష్మయ్య, నల్లూరి వీరాజ్, కొర్స నాగరాజు, అరవింద్, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు ధర్మపత్ని విజయలక్ష్మీ పుట్టినరోజు వేడుకలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయలక్ష్మీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తమ నివాసంలో భర్త రవిచంద్ర, కుమారులు నిఖిల్ చంద్ర-అనీల,నాగరాజు వద్దిరాజు-అర్చిత,కూతురు-అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని-గంగుల సందీప్ లతో కలిసి కేక్ కట్ చేశారు. మనవళ్లు, మనుమరాలుతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు కుమారుడు ప్రీతమ్, మరిది-చెల్లెలు వద్దిరాజు వెంకటేశ్వర్లు- పద్మావతి,ఎంపీ రవిచంద్ర సన్నిహితులు వీ.ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి,సురేష్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# నాలుగేళ్ల బాలుడిని గొడ్డలితో నరికి చంపిన యువకుడు

- **పాత కుటుంబ తగాధలే కారణమని అనుమానం**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

అభం శుభం ఎరుగని నాలుగేళ్ల పసి బాలుడిని 30 సంవత్సరాల ఓ యువకుడు గొడ్డలితో నరికి చంపిన సంఘటన తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మద్ది గూడెం అడవి పోడు భూములలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు కుటుంబీకులు అందించిన వివరాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కోయ నర్సాపురం గ్రామానికి చెందిన పలు ఆదివాసి కుటుంబాలు మద్ది గూడెం గ్రామ సమీప అడవిలో పోడునరకి ఆ భూములను సాగు చేసుకుంటున్నారు ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విడిపోవడంతో మద్ది గూడెం గ్రామం కాస్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉండిపోగా కోయ నర్సాపురం గ్రామం తెలంగాణలో ఉంది. దీంతో ఈ కుటుంబాలు తెలంగాణలో భూములు మాత్రం ఆంధ్రప్రదేశ్ లో ఉండడంతో ఈ కోయ నర్సాపురం గ్రామస్తులు రోజు ఆ పొలాల వద్దకు వెళ్లి పొలం పనులు చూసుకుంటూ



తిరిగి కోయ నర్సాపురం గ్రామానికి వస్తుంటారు. ఈ క్రమంలో కనితి వెంకటేష్ భార్య రమ్య తమ నాలుగేళ్ల కుమారుడునాగరాజుని సోమవారం ఆంధ్రప్రదేశ్ మద్ది గూడెంలో ఉన్న తమ పోడు పొలం వద్దకు వెళ్లి పత్తి పంట తీస్తుండగా వీరితోపాటు గ్రామంలో మరికొంత మంది అదే పొలాలకు వెళ్లి పత్తి తీస్తూ తమ తమ పిల్లలను ఆడుకునే నిమిత్తం ఒకచోట ఉంచారు. పెద్దలు తమ పనులు నిమగ్నమై ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన ముర్రం కోటేస్ అనే యువకుడు గొడ్డలితో పిల్లలతో ఆటలాడుకుంటున్న కనితి నాగరాజు( 4) అనే బాలుడిని వెనుక నుండి మెడ తల భాగంలో గట్టిగా నరకడంతో మెడపై గొడ్డలి వేటు బలంగా పడి తీవ్ర గాయమై రక్తస్రావంతో సంఘటనా స్థలంలోని గిలగిలా కొట్టుకుంటున్నాడు దీంతో మిగతా పిల్లలు కేకలు వేయడంతో హుటా ఉట్టిన తల్లిదండ్రులు సంఘటన స్థలానికి పరుగు పరుగున వచ్చారు. నాగరాజు రక్తపు మడుగులు కొట్టుమిట్టలాడుతుండగా గొడ్డలితో నరికిన ముర్రం కోటేష్ మూరు?డిలా ప్రవర్తిస్తూ అక్కడే ఉండడంతో నాగరాజు తల్లిదండ్రులు అతన్ని పట్టుకొని గొడ్డలి లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ పెనుగులాటలు గొడ్డలి విడిచిపెట్టి ముర్రం వెంకటేష్ సంఘటన స్థలం నుండి పరారయ్యాడు. ఈ క్రమంలో కొనవిపిరితో రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న నాగరాజు అక్కడే ప్రాణం విడిచాడు. ఈ విషయం కాస్త పొలాల వద్ద ఉన్న వారందరికీ మద్ది గూడెంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ఆ ప్రాంత వాసులకు తెలియడంతో ముర్రం కోటేష్ని చుట్టుపక్కల వెతికి పట్టుకునే ప్రయత్నం చేయగా ఆచూకీ లభించలేదు . కాగా గముర్రం కోటేష్ కుటుంబానికి కనితి వెంకటేష్ కుటుంబాలకు గతంలో పలు కుటుంబ తగాదాలు ఉన్నట్లు దీంతోనే ముర్రం కోటేష్ ఈ అత్యకు పాల్పడినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# భూ భారతితో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు

- **సమగ్ర భూ సర్వే చేపట్టాలి**
- **మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు పేరుతో రైతు భరోసా జాప్యం తగదు**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం




ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రైబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు. రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్థానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహా రావు, బిక్కసాని గంగాధర్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మర్రి తండ్రి జంగిరెడ్డికి నివాళులు

**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి స్వర్గీయ జంగిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఈనెల 20వతేదీన మృతి చెందగా, సోమవారం (ఈరోజు)దశదిన కర్మకాండ స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరళ్లపల్లిలో జరిగింది.ఈ కార్యానికి ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ మంత్రులు దయాకరరావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్



కుమార్ రెడ్డిలు హాజరై జంగిరెడ్డి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.జంగిరెడ్డి సతీమణి అమృతమ్మ, కుమారులు జనార్ధన్ రెడ్డి, వెంకటరెడ్డి, కూతురు ఇందిరలను రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, దయాకరరావు , శ్రీనివాస్ గౌడ్, నవీన్ కుమార్ రెడ్డిలు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.







# సాయిరాం హాస్పిటల్స్‌లో బాలుడికి పునర్జన్మ




వనం నాగయ్య, కెరటం న్యూస్

వైద్యో నారాయణో హరి: అనే విలువైన నానుడిని నిజం చేస్తూ ఖమ్మంలోని సాయిరాం హాస్పిటల్స్ వైద్య బృందం అరుదైన ఘనతను సాధించారు. లక్ష మందిలో ఒకరిలో మాత్రమే కనిపించే ఓ అత్యంత ప్రమాదకరమైన 'పారా డ్యూడనల్ హెర్నియా' అనే జబ్బు నుండి 13 ఏండ్ల బాలుడిని రక్షించి పునర్జన్మ ప్రసాదించారు. దాదాపు మరణపు అంచుల్లోకి వెళ్లిన బాలుడికి హైదరాబాద్, ముంబై, ఢిల్లీ తదితర నగరాల్లోనే అందుబాటులో ఉండే వైద్య సేవలను ఖమ్మం సాయిరాం హాస్పిటల్స్‌లో అందించి ఆ బాలుడి కుటుంబంలో వెలుగులు నింపారు. ఖమ్మం గుమ్మంలో అత్యాధునిక హాస్పిటల్స్‌గా పేరున్న సాయిరాం హాస్పిటల్స్ వైద్య బృందం సాధించిన ఈ ఘనతకు సంబంధించి ఆ హాస్పిటల్స్ చైర్మన్ డా.జంగాల స్వాతి, మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.సునీల్ కుమార్ జంగాల సమక్షంలో మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో బాలుడిని రక్షించిన విధానాన్ని హాస్పిటల్ వైద్య బృందం వివరించారు. ఈ సందర్భంగా డా. సునీల్ కుమార్ జంగాల, సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ ప్లాంటేషన్ సర్జన్ డా. తరుణ్ గట్టు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.వెంకటేశ్ పున్న, నెఫ్రాలజిస్ట్(నిమ్స్) డా.టి.విజేష్ వర్మ, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు, అనస్థీషియాలజీ(ఏఐఐఏఎంఎస్ జోధ్‌పూర్) డా.కేవీ అఖిల్, అర్థోపెడిక్ సర్జన్ (ఏఐఐఏఎంఎస్ జోధ్‌పూర్) డా.లిఖిత్‌రాం, జనరల్ ఫిజీషియన్ డా.త్రిషూల్ రెడ్డి, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డా.వి.నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం...సుమారు ఒక నెల రోజుల ముందు భద్రాచలం నగరానికి చెందిన ఓ 13 ఏండ్ల బాలుడి ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్న పరిస్థితుల్లో కడుపునొప్పితో అర్ధరాత్రి వేళ సాయిరాం హాస్పిటల్స్‌కు ఆయన కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. తీవ్రమైన జ్వరం, పల్స్, బీపీ రికార్డు కాలేని పరిస్థితుల్లో 100శాతం ఆక్సీజన్ సపోర్టుతో, వెంటిలేటర్‌పై వచ్చాడు. ఈ పరిస్థితుల్లో తమ వైద్య బృందం ఆ బాలుడికి సీటీ స్కాన్, తదితర హై అడ్వాన్స్ పరిక్షలు నిర్వహించగా అందులో లక్షమందిలో ఒకరికి మాత్రమే వచ్చే అరుదైన 'పారా డ్యూడనల్ హెర్నియా' అనే సమస్య ఉన్నట్టుగా నిర్ధారించామని అన్నారు. 'పారా డ్యూడనల్ హెర్నియా' కారణంగా బాలుడి కడుపులో చిన్న పేగులు దాదాపు 80శాతం కుళ్లిపోయి, రక్త సరఫరా లేక బీపీ గంటగంటకూ తగ్గిపోతూ ఉన్న పరిస్థితుల్లో ఆపరేషన్ థియేటర్‌లో గంటల తరబడి సర్జరీ పూర్తిచేశామన్నారు. కుళ్లిపోయిన పేగులు తొలగించి మళ్లీ అతికించినట్టు తెలిపారు. సర్జరీ పూర్తి చేసిన తరువాత 20 రోజుల పాటు బాలుడు ఐసీయూలోనే ఉంటూ ప్రస్తుతం సాధారణ స్థితికి చేరుకున్నాడని ఆ బాలుడిని మీడియా ఎదుటకు తీసుకొచ్చారు. నాడు అత్యంత విషమంగా ఉన్న బాలుడి పరిస్థితిని వివిధ వైద్య పరిక్షల ద్వారా గుర్తించి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బాలుడి తల్లి మాట్లాడుతూ.. తమ బాబుకు పునర్జన్మ ప్రసాదించిన సాయిరాం హాస్పిటల్స్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాలుడు కోలుకోవడంతో మా కుటుంబం అంతా ఆనందంగా ఉందని ఆమె ఉద్వేగంగా మీడియా ఎదుట ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం హాస్పిటల్స్ సీఈఓ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. సాయిరాం హాస్పిటల్స్‌లో అరుదైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేసి బాలుడి ప్రాణాలు కాపాడిన తమ వైద్య బృందానికి హాస్పిటల్స్ చైర్మన్ డా. స్వాతి జంగాల, మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా. సునీల్‌కుమార్ జంగాల అభినందనలు తెలిపారు. రాబోవు కాలంలో అత్యంత రిస్క్ కేసులను సైతం సునాయాసంగా తమ హాస్పిటల్స్‌లో వైద్య సేవలు అందించనున్నామని తెలిపారు. నిపుణులైన వైద్య బృందం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, హై అడ్వాన్స్ ఎక్విప్‌మెంట్ సాయిరాం హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్నాయనీ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.